# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 02.05.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,678.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:181

www.vishalabharati.com


# త్వరలో రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ పాలసీ



## ఇది దేశానికి రోల్ మోడల్‌గా నిలవబోతోంది

- కార్మికుల చెమట చుక్కలే అభివృద్ధికి బాటలువేసింది
- సింగరేణి లాభాలలో కార్మికులకు వాటా ఇచ్చి బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్ష చూపించింది
- ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోవద్దు.
- లక్ష కోట్లుతో బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది
- రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ అయింది
- రవీంద్రభారతిలో శ్రమశక్తి, ఉత్తమ యాజమాన్య అవార్డుల ప్రధానం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

*త్వరలో రాష్ట్రంలో 'గిగ్ వర్కర్స్ పాలసీ' తీసుకురాబోతున్నామని, ఇది దేశానికి రోల్ మోడల్గా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికుల చెమట చుక్కలే ప్రపంచ అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 'ప్రపంచ కార్మిక దినోత్సవం'(మేడే) సందర్భంగా రవీంద్రభారతిలో శ్రమశక్తి, ఉత్తమ యాజమాన్య అవార్డుల ప్రధానం కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సాధనలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్, అసంఘటిత కార్మికుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కార్మికులను ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు.*

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందంటే కార్మికుల సహకారం ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లాభాలలో కార్మికులకు వాటా ఇచ్చి బోనస్ ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యుత్ వ్యవస్థ కుప్ప కూలే పరిస్థితి వచ్చిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక పద్ధతి ప్రకారం నష్టాలను




..మిగతా 2 లో

# పెహల్‌గామ్ దాడి ఘటనపై దర్యాప్తు

- పిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- ఇలాంటి సమయంలో సైనిక బలగాలను నిర్వీర్యం చేయరాదు
- సైనిక దళాల మనోస్థైర్యాన్ని దెబ్బతీయరాదు:సుప్రీంకోర్టు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** పెహల్‌గామ్ ఉగ్రదాడి ఘటనపై రిటైర్డ్ జడ్జీతో న్యాయ విచారణ చేపట్టాలని దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ సూర్య కాంత్, ఎన్కే సింగ్‌తో కూడిన ధర్మాసనం ఆ పిటీషన్‌ను తిరస్కరించింది. ఫతేష్ సాహూ అనే వ్యక్తి పిటీషన్ దాఖలు చేశారు. ఇలాంటి సమయంలో సైనిక బలగాలను నిర్వీర్యం చేయరాదు అని కోర్టు అభిప్రాయ పడింది. ఉగ్రవాదంపై పోరాటం చేసేందుకు ప్రతి ఒక్క భారతీయుడు చేయి చేయి కలిపిన కీలకమైన సమయమిదని, ఇలాంటి సందర్భంలో సైనిక దళాల

..మిగతా 3 లో



# జమ్ము కశ్మీర్‌లోనే పెహల్‌గామ్ ఉగ్రవాదులు

- దాడి చేసి వారమైన కశ్మీర్‌లోనే ఉన్నట్టు సమాచారం
- ఎన్ఐఏ వర్గాలు తాజాగా వెల్లడి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** గత వారం పెహల్‌గామ్‌లోని మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందినవ ఇంకా జమ్ము కశ్మీర్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రఘటన జరిగి వారం రోజులు గడిచినా దాడికి పాల్పడిన ముష్కరులు మాత్రం ఇంకా కశ్మీర్‌లోనే దాగి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్ఐఏ వర్గాలు తాజాగా వెల్లడించాయి.ముష్కరులు దక్షిణ కశ్మీర్ లో తలదాచుకున్నట్లు ఎన్ఐఏ

..మిగతా 4 లో

# పెహల్‌గామ్ కి మళ్లీ పర్యాటకుల తాకిడి

- మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పెహల్‌గామ్
- ఉగ్రదాడి జరిగిన వారం తరువాత క్రమంగా పెరుగుతున్న జనాలు

..మిగతా 2 లో

# ముమ్మాటికీ రాష్ట్రానికి కాంగ్రెస్సే విలన్

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి
- కార్మికుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుంది
- బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఒక చెంపపెట్టు.
- రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కన్నా వ్యక్తిగత ప్రచారమే ఎక్కువ
- సొంత పార్టీ ఎమ్మెల్యేలే రేవంత్ పేరు మర్చిపోతున్నారు
- ఒక్క మంచిపని చేయని సీఎం రేవంత్
- ఆయన తెలంగాణలో పదవులను అనుభవిస్తూ ఆంధ్రాకు వత్తాసు పలకడం సిగ్గుచేటు.



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ముమ్మాటికీ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీనే విలన్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన మేడే

..మిగతా 2 లో




# మే 3 వరకు ఎల్ఆర్ఎస్ గడువు

- ఫీజు చెల్లింపులపై 25 శాతం రాయితీ
- అన్ని భూములకూ పక్కా లెక్క ఉండాలి

# ముస్లింలను బీసీలోకి చేర్చడం కాంగ్రెస్ చారిత్రాత్మకంగా పొరపాటు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- కులగణనతో ఎస్సీలలో ఉప-వర్గీకరణకు మార్గం సుగమం
- కాంగ్రెస్ ,బీఆర్ఎస్ బీసీ సమస్యలపై పనిచేయలేదు
- దేశవ్యాప్తంగా కులగణన హర్షణీయం
- ప్రధాని మోదీకి కృతజ్ఞతలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** జనాభా లెక్కలతో పాటు దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ఇటీవలె కేంద్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందిస్తూ.. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రిజర్వేషన్ విధానాలను మార్చడం, ముస్లిం జనాభాను బీసీ వర్గంలోకి చేర్చడం ద్వారా కాంగ్రెస్

..మిగతా 2 లో



# జూన్ లో బోనాల జాతర

- రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన
- జూన్ 26న ప్రారంభమై జూలై 24న ముగుస్తాయి.
- గోల్కొండలోని జగదాంబిక దేవాలయంలో బోనాల సంబురాలకు శ్రీకారం
- యాట హైదరాబాద్ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా బోనాలు

2 లో

# మాజీ కేంద్రమంత్రి గిరిజా వ్యాస్ కన్నుమూత

- హారతి ఇస్తుండగా.. మంటలు
- దాంతో 90 శాతం కాలిన దేహం
- అహ్మదాబాద్‌లోని జైడస్ ఆసుపత్రిలో గత నెల రోజులుగా చికిత్స
- రాజకీయ, సామాజిక, విద్యారంగంలో విశేష కృషి
- జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గానూ సేవలు
- మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్, గోవింద్ సింగ్ నేతలు సంతాపం
- గిరిజా మరణం అందరికీ తీరని లోటు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ గురువారం అహ్మదాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. గత నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని నివాసంలో మార్చి 31న పూజ చేస్తున్న సమయంలో సమయంలో హారతి ఇస్తుండగా.. మంటలు అంటుకున్నాయి.దాంతో 90శాతం కాలిన గాయాలతో ఉన్న ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆమె అహ్మదాబాద్‌లోని జైడస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కుటుంబ సభ్యులు ఉదయ్‌పూర్‌లోని నివాసానికి పార్థీవ దేహాన్ని తరలించనున్నట్లు

..మిగతా 2 లో

# ఎవరినీ వదిలిపెట్టం

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వార్నింగ్.
- ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు ఆయన నివాళులు
- ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై మోదీ జీరో టాలరెన్స్ పాలసీ
- ఉగ్రవాదం నిర్మూలించే వరకు పోరాటం
- బోడో సామాజికవేత్త ఉపేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరించిన షా



..మిగతా 2 లో

# జనన,మరణ రికార్డులతో ఓటర్ల జాబితా

- కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం కోసం
- 1960, 69 ప్రకారం జనన, మరణాల సమాచారం
- దాంతో ఓటింగ్ ప్రక్రియను మరింత సౌకర్యంతం

..మిగతా 3 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
02.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## బాబా రాందేవ్ పై హైకోర్టు అసంతృప్తి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:హమ్‌దార్ద్ కంపెనీ షర్బత్‌పై బాబా రాందేవ్ చేసిన 'షర్బత్ జిహాద్' వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణకు వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు నోటీసులు జారీ చేయనున్నది. హమ్‌దార్ద్ ఉత్పత్తులకు సంబంధించి రాందేవ్ బాబా ఎలాంటి ప్రకటనలు చేయకుండా గతంలో కోర్టు నిషేధించిన విషయం తెలిసిందే. యోగా గురువు ఎవరి నియంత్రణలో లేడని.. ఆయన తన సొంత ప్రపంచంలోనే నివరిస్తున్నాంటూ ఢిల్లీ హైకోర్టు గురువారం విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇటీవల హమ్‌దార్ద్ ఉత్పత్తులపై భవిష్యత్‌లో ఎలాంటి ప్రకటన చేయొద్దని ఢిల్లీ హైకోర్టు ఇటీవల యోగా గురువును ఆదేశించింది. కోర్టు ఆదేశాలు ఉన్నా బాబా రాందేవ్ అభ్యంతకరమైన వ్యాఖ్యలు చేస్తూ వీడియోను విడుదల చేశారని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఆయన ఎవరి నియంత్రణలో లేడని.. తన సొంత ప్రపంచంలో నివసిస్తున్నారన్నారు. ఆయన ఆలోచనలను తనలోనే ఉంచాలని, వాటిని వ్యక్తపరచాల్సిన అవసరం లేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. హమ్‌దార్ద్ సంస్థకి చెందిన రూఅఫ్జాపై రామ్‌దేవ్ ఇకపై ఎలాంటి బహిరంగ వ్యాఖ్యలు, ప్రకటనలు, వీడియోలను పోస్ట్ చేయకూడదంటూ గతంలో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల దృష్ట్యా ఆయన అఫిడవిట్, వీడియో ప్రాథమికంగా కోర్టు ధిక్కారణ కిందకే వస్తాయన్నారు. విచారణకు హాజరుకావాల్సిందిగా రామ్‌దేవ్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 3న పతంజలికి చెందిన గులాబ్ షర్బత్ బ్రాండ్‌ని బాబా రాందేవ్ ప్రచారం చేశారు.



# పెహల్‌గామ్ కి మళ్ళీ పర్యాటకుల తాకిడి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ లో గల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముష్కరులు సృష్టించిన నరమేధంలో 26 మంది బలయ్యారు. అయితే, ఈ దాడి తర్వాత జనం ఆ ప్లేస్‌కు వెళ్లేందుకు కాస్త వెనకడుగు వేసినప్పటికీ.. మళ్లీ పెహల్‌గామ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి పర్యాటకులు క్యూ కడుతున్నారు.దాడి అనంతరం పెహల్‌గామ్‌ప్రాంతం.. ప్రస్తుతం టూరిస్ట్‌లతో కళకళలాడుతోంది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పెహల్‌గామ్ బాటపడుతున్నారు. అక్కడ అందమైన ప్రదేశాల్లో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి వ్యాలీని చుట్టేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.మరోవైపు కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేసింది. లోయలో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది.

# త్వరలో రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ పాలసీ

తరువాయి భాగం




నివారిస్తూ ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు.
ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టామని, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన హామీ ఇచ్చారు. కార్మికులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. అసంఘటిత కార్మికుల కోసం గిగ్ వర్కర్స్ పాలసీని త్వరలో తీసుకురాబోతున్నామని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్ష చూపించిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను అణచివేసి 50 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'ఆర్టీసీలో సమ్మెపై చర్చలు జరుగుతున్నాయంటున్నారు. ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నా సమ్మె ఆలోచన వీడండి. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు. మీ సంస్థ దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉందని ఆయన అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగిందని ఆరోపించారు. గత పాలకులు 50 వేల కోట్లు కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ పెట్టారని, 1 లక్షా 20 వేల కోట్లు ఇతర విభాగాల్లో పెండింగ్ పెట్టి వెళ్లారని, సర్పంచులకు బకాయిలు చెల్లించలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారం చేపట్టే నాటికి ప్రతీ సంస్థలో 8 లక్షల 29 వేల కోట్లు అప్పు పెట్టి వెళ్లారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. లక్ష కోట్లు పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలలు నుంచి తనతో పాటు మంత్రులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోందని, మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుందని ఆయన తెలిపారు.ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోవద్దని, ఏదైనా సమస్య ఉంటే మంత్రితో చర్చించాలని రేవంత్ రెడ్డి సూచించారు. వచ్చే ఆదాయమంతా కార్మికులకే ఖర్చు చేస్తామని, ఎలా ఖర్చు చేయాలో కార్మికులే సూచన చేయాలని ఆయన అన్నారు. అణా పైసా కూడా తాను ఇంటికి తీసుకెళ్లేది లేదని, కార్మికుల కోసమే ఖర్చు చేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, అందుకే ఒకసారి ఆలోచించాలని ఆయన కోరారు. కష్టమైనా, నిష్ఠూరమైనా ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన అన్నారు. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుందని, ఆర్టీసీ కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు

# ముమ్మాటికీ రాష్ట్రానికి కాంగ్రెస్సే విలన్


తరువాయి భాగం



వేడుకల్లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పాల్గొని, కార్మికుల పక్షాన తమ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నోట రేవంత్ మాట రాలేదని సీఎం అక్కసు వెళ్లగక్కుతున్నారు. కేసీఆర్ గురించి కామెంట్ చేసేటోళ్లకు బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఒక చెంపపెట్టు. కాంగ్రెస్ అంటే రేవంత్ ఒక్కడేనన్న భ్రమలో ఉన్నడు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కన్నా వ్యక్తిగత ప్రచారమే ఎక్కువ. పోరాడి సాధించుకున్న తెలంగాణపై మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు. ఆనాడు తెలంగాణ ఇచ్చింది ప్రేమతో కాదు.. భయంతో అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే రేవంత్ పేరు మర్చిపోతున్నారు. ఒక్క మంచిపని చేయని రేవంత్ పేరు ప్రజలెందుకు గుర్తు పెట్టుకుంటారు. రేవంత్ వల్ల బాధించబడ్డ వారే ఆయనను ఓడించేందుకు గుర్తు పెట్టుకుంటారు. ముమ్మాటికీ తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్సే విలన్. ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపిందే కాంగ్రెస్. ఉద్యమ సమయంలో 359 మందికి కాల్చి చంపిన పాపం కాంగ్రెస్ పార్టీది కాదా..? కేసీఆర్ దీక్ష సమయంలో విద్యార్థుల బలిదానాలకు కాంగ్రెస్ కారణం కాదా..? అందుకే ముమ్మాటికీ తెలంగాణకు మెయిన్ విలన్ కాంగ్రెస్సే అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్కతుర్తి బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటలను ప్రజలంతా స్వాగతించింద్రు. పదవి రాగానే సోనియాని బలి దేవతన్న మాటలు మరచిపోయావా? తెలంగాణలో పదవులను అనుభవిస్తూ ఆంధ్రాకు వత్తాసు పలకడం సిగ్గుచేటు. తెలంగాణ ద్రోహుల కొమ్ముకాసేటోళ్లకు మన అభివృద్ధి కూడా భ్రమే. అధికారం కోసం దిగజారే నైజం రేవంత్ రెడ్డిది. పదేండ్లు మాదే అధికారమన్న వాళ్లకి కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉంటే భయమెందుకు. ఎన్ని రోజులు పదవిలో ఉంటాడో గ్యారెంటీ లేని సీఎం రేవంత్. అడ్డగోలుగా హామీలిచ్చి అమలు చేయలేకే విమర్శలు. కేసీఆర్ పై చిల్లర మాటలు మాని హామీల అమలుపై దృష్టి పెట్టండి అని రేవంత్ రెడ్డికి జగదీశ్ రెడ్డి సూచించారు.

# మే 3 వరకు ఎల్ఆర్ఎస్ గడువు

విశాల.భారతి, స్టేట్ బ్యూరో:




తెలంగాణ ప్రభుత్వం తను తీసుకున్న నిర్ణయాలపై మరీ కఠినంగా ఏమీ వ్యవహరించట్లేదు. ఒక్కోసారి గడువు పెంచాల్సి వస్తే పెంచుతోంది కూడా. అదే చెయ్యాల్సినది కూడా. అప్పుడే ఆ ప్రభుత్వం పట్ల ప్రజలు ఒకింత పాజిటివ్ ఫీల్ కలిగివుంటారు తెలంగాణ ప్రభుత్వం భూములకు సంబంధించి గట్టిగానే ప్లాన్ చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి.. స్వతహాగానే రియల్ ఎస్టేట్ కింగ్ కదా. అందువల్ల ఆయన.. సీఎం అయినప్పటి నుంచి భూములపై బాగా ఫోకస్ పెట్టారు. ఫోర్త్ సిటీ అనేది కూడా నిర్మించే పనిలో ఉన్నారు. సరే అది అలా ఉంచితే.. 2 నెలలుగా హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం లేదా.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ లేదా LRS గడువును మే 3 వరకు పొడిగించారు. నిజానికి ఈ స్కీమ్ మార్చి 31కే ముగిసింది. ఐతే.. చాలా మంది LRS చేయించుకోకపోవడంతో.. ఏప్రిల్ 30 వరకు గడువు పెంచారు. ఇప్పటికీ ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇక ఇవ్వకపోవచ్చు. మరో గొప్ప విషయం ఏంటంటే.. LRS ఫీజు చెల్లింపులపై 25 శాతం రాయితీ కూడా కొనసాగుతుంది. అందువల్ల LRS ఇంకా చేయించుకోని భూయజమానులు వెంటనే చేయించుకొని.. 25 శాతం తక్కువ ఫీజు చెల్లించి, స్కీమ్ ప్రయోజనాలు పొందవచ్చు. దీనిపై పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**LRS అంటే ఏమిటి?:**

కొన్ని కొన్ని భూములకు అడ్డదిడ్డమైన లెక్కలుంటాయి. సరైన రిజిస్ట్రేషన్ ఉండదు. గందరగోళంగా ఉంటాయి. వాటిని అలాగే వదిలేస్తే.. భూభారతి లాంటి సాఫ్ట్‌వేర్ తెచ్చి ప్రయోజనం ఉండదు. అన్ని భూములకూ పక్కా లెక్క ఉండాలి. ప్రతీ గజానికీ లెక్క తేలాలి కదా. అందువల్ల ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే LRS. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు 2020లో ఈ LRS స్కీమ్ వచ్చింది.

# ఎవరినీ వదిలిపెట్టం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దాడికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు కేంద్రమంత్రి నివాళులర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో బోడో సామాజికవేత్త ఉపేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారన్నారు. ప్రభుత్వం వారిపై బలంగా పోరాడుతుందన్నారు. మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటేనన్నారు. ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది మోదీ సర్కార్ అనీ.. ఎవరినీ వదిలిపెట్టదని హెచ్చరించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారికి తప్పనిసరిగా శిక్ష పడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతమైనా.. వామపక్ష తీవ్రవాదం ఉన్న ప్రాంతం అయినా, కశ్మీర్‌పై ఉగ్రవాద నీడ అయినా ప్రభుత్వం అందరికీ బలమైన సమాధానం ఇస్తుందన్నారు. ఎవరినీ వదిలిపెట్టబోమని.. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో 140 మంది భారతీయులే కాకుండా ప్రపంచం మొత్తం భారత్‌లో నిలుస్తుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచంలోని అన్ని దేశాలు ఐక్యంగా ఉన్నాయన్నారు. ఉపేంద్రనాథ్ విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బోడో సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా వారి భాష, సంస్కృతి, అభివృద్ధి కోసం పోరాడిన చిన్న తెగులకు ఈ విగ్రహం కీలకమైందన్నారు. బోడోఫా విగ్రహం బోడో సమాజంపై మాత్రమే కాకుండా అన్ని చిన్న తెగలపై కూడా గౌరవాన్ని పెంచుతుందన్నారు.

# ...గిరిజా వ్యాస్ కన్నుమూత

తరువాయి భాగం

తెలిపారు. అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.గిరిజా వ్యాస్ రాజకీయ, సామాజిక, విద్యారంగంలో విలువైన సేవలుందించారు. ఆమె జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గానూ పని చేశారు. పలుసార్లు లోక్‌సభలో ఎంపీగా ఎన్నికై.. కేంద్ర ప్రభుత్వంలో కీలక శాఖలకు మంత్రిగా పని చేశారు. విద్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషి మరువలేనిది. డాక్టర్ వ్యాస్ మరణంతో కాంగ్రెస్ పార్టీలో విషాదం అలుముకున్నది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్, గోవింద్ సింగ్ పలువురు నేతలు సంతాపం. వ్యక్తం చేశారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ స్పందిస్తూ.. గిరిజా వ్యాస్ మరణం అందరికీ తీరని లోటన్నారు. విద్య, రాజకీయ, సామాజిక రంగంలో అపారమైన కృషి చేశారన్నారు. ఆమె మరణం అందరికీ షాక్ లాంటిదన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోవింద్ సింగ్ మాట్లాడుతూ..ఆమె మరణం కాంగ్రెస్‌కు తీరని లోటన్నారు. గిరిజా వ్యాస్ జీ మరణ వార్త చాలా బాధాకరమని ఆ రాష్ట్ర సీఎం ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

**గిరిజా వ్యాస్ గురించి..**

గిరిజా వ్యాస్ 1946 జూలై 8న కృష్ణ శర్మ, జమునా దేవి వ్యాస్ దంపతులకు జన్మించారు. తత్వశాస్త్రంలో డాక్టరేట్ పొందారు. ఆమె ఉదయపూర్‌లోని మోహన్ లాల్ సుఖాడియా విశ్వవిద్యాలయం, డెలావేర్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేశారు. 1985లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమె రాజస్థాన్‌లోని ఉదయపూర్ నుంచి శాసనసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. 1990 వరకు రాజస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. 1991లో ఉదయపూర్ నుంచి పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. పీవీ నరసింహారావు ప్రభుత్వంలో సమాచారశాఖ మంత్రిగా పని చేశారు. 1993లో అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పని చేశారు. 1996లో 2వసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999లో లోక్‌సభకు మూడోసారి ఎన్నికయ్యారు. 2001 నుంచి 2004 వరకు ఆమె రాజస్థాన్ ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా పని చేశారు. 2005 ఫిబ్రవరిలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జాతీయ మహిళా కమిషన్ చైపర్సన్ పదవికి ఆమెను నామినేట్ చేసింది. ఆమె 2011 ఆగస్టు ఒకటి వరకు పదవిలో కొనసాగారు. ఆమె 2008లో రాజస్థాన్ శాసనసభకు ఎన్నికయ్యారు. 2013లో గృహనిర్మాణ, పట్టణ పేదరిక నిర్మూలన మంత్రిగా పని చేశారు.

# ముస్లింలను బీసీలోకి చేర్చడం కాంగ్రెస్ చారిత్రాత్మకంగా పొరపాటు

తరువాయి భాగం

పార్టీ చారిత్రాత్మకంగా వెనుకబడిన తరగతుల (బీసీ) ప్రయోజనాలను దెబ్బతీసిందని ఆరోపించారు. కేవలం ఎస్సీ, ఎస్టీ నేపథ్యాల కారణంగానే రామ్ నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్లు వేయడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని, దీర్ఘకాలంగా ఉన్న మాదిగ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించే దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కుల గణనతో ఎస్సీలలో ఉపవర్గీకరణకు మార్గం సుగమం అవుతుంది అన్నారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుల గణనపై ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, కానీ చర్య తీసుకోవడంలో విఫలమయ్యారు. బిజెపి తరపున సుష్మా స్వరాజ్ అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీకి కుల గణనకు మద్దతుగా ఒక లేఖ రాశారు. అయినప్పటికీ 2011 జనాభా లెక్కల్లో అప్పటి హోంమంత్రి పి. చిదంబరం వ్యతిరేకత కారణంగా కుల గణనను మినహాయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన బీసీ వ్యతిరేకమని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీల్లో ముస్లింలను చేర్చడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ ఎప్పుడూ బీసీ సమస్యలపై నిజాయితీగా పని చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రాజకీయ లాభం కోసం కాంగ్రెస్ మతపరమైన, కుల ఆధారిత విభజనలను సృష్టిస్తోందని ఆరోపించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బీసీల పట్ల కాంగ్రెస్ వైఖరి అస్థిరంగా, అవకాశవాదంగా ఉందని నొక్కి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి మోదీని కులం ఆధారంగా తక్కువ చేసి మాట్లాడిందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్‌కు మంజూరు, అగ్రవర్ణాలలో ఆర్థికంగా బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్, ముస్లిం మహిళలకు న్యాయం, సాధికారతను నిర్ధారించే ట్రిపుల్ తలాక్ రద్దు గురించి కిషన్ రెడ్డి ప్రస్తావించారు.
బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ "సబ్కా సాత్, సబ్కా వికాస్" అనే సమ్మిళిత నినాదంతో పనిచేస్తుందని తెలిపారు. చారిత్రక సందర్భాన్ని ప్రస్తావిస్తూ 1881 నుండి 1931 వరకు కుల గణన ప్రక్రియలో భాగంగా ఉందని, కానీ స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ నాయకత్వంలో, 1951 నుండి కుల డేటా సేకరణ నిలిపివేయబడిందని వివరించారు. జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా ఆజాద్ వంటి ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కుల ఆధారిత గణనను బహిరంగంగా వ్యతిరేకించారు. మైనారిటీ జనాభా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినందున వారిని కూడా ఉద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ రాజీవ్ గాంధీ 1990లో పార్లమెంటులో మండల్ కమిషన్ సిఫార్సులను తిరస్కరించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# జూన్ లో బోనాల జాతర

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హిందువులు జరుపుకునే పండుగల్లో ఒకటి బోనాల జాతర. ఈ పండుగ ప్రధానంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుపుకుంటారు. ఆషాడం వస్తుందంటే చాలు బోనాల పండగ సందడి మొదలవుతుంది. సాధారణంగా జూలై లేక ఆగష్టులో వచ్చే ఆషాఢ మాసంలో అంగరంగ వైభవంగా జరిగే బోనాల జాతరకు ముహర్తం ఫిక్స్ అయింది. 2025 ఏడాదికి సంబంధించి ఆషాడం బోనాల షెడ్యూల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల జాతరకు ముహర్తం ఫిక్స్ అయింది. ఆషాడ మాసంలో జరుపుకునే బోనాల పండగను తెలంగాణ ప్రభుత్వం ఏటా ఘనంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపద్యంలో చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను ప్రకటించింది. జూన్ నెలలో బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. 2025 సంవత్సరానికి సంబంధించి ఆషాడం బోనాల షెడ్యూల్ తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి. రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగను జరుపుకునే తేదీలను ప్రభుత్వం ఈ ఏడాది అధికారికంగా ప్రకటించింది. తెలుగు పంచాంగం ప్రకారం జ్యేష్ఠ మాసం అమావాస్య తర్వాత ఆషాఢ మాసం మొదలవుతుంది. ఈ ఆషాఢ మాసంలోని మొదటి గురువారం లేదా తొలి ఆదివారం రోజున గోల్కొండలోని జగదాంబిక దేవాలయంలో బోనాల సంబురాలకు శ్రీకారం చుడతారు. బంగారు బోనంతో సంబురాలు ప్రారంభమవుతాయి. ఈ ఏడాది బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. జూన్ 26వ తేదీ గురువారం చారిత్రక గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక అమ్మవారికి మొదటి బోనం సమర్పించడంతో బోనాలు సంబురాలు మొదలవుతాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
02.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## పెహల్గామ్ దాడి ఘటనపై దర్యాప్తు

**తరువాయి భాగం:** మనోస్థైర్యాన్ని దెబ్బతీయరాదు అని, ఆ అంశంలో ఉన్న సున్నితత్వాన్ని అర్థం చేసుకోవాలని ధర్మాసనం పేర్కొన్నది.సమస్యలను పరిష్కరించడమే జడ్జీల టాస్క్ అని, దర్యాప్తులు చేపట్టడం తమ పని కాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. బాధ్యతాయుతమైన వ్యక్తిగా వ్యవహరించాలని, భద్రతా దళాలను ఇలాగే నిర్వీర్యం చేస్తారా అని, ఎప్పటి నుంచి హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలు దర్యాప్తుల్లో నిపుణులు అయ్యారని కోర్టు ప్రశ్నించింది. తాము కేవలం వివాదాలను పరిష్కరిస్తామని ధర్మాసనం తెలిపింది. సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో దర్యాప్తు చేపట్టాలని దాఖలు చేసిన పిటీషన్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు పిటీషనర్ తెలిపారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హైకోర్టును ఆశ్రయించేందుకు ఆ పిటీషనర్‌కు కోర్టు అనుమతి ఇచ్చింది.



# ఘనంగా మేడే ఉత్సవాలు

**మునుగోడు విశాలభారతి:**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటియుసి మిల్లు హమాలీ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం , మార్కెట్ , సెంట్రింగ్, ఆటో , చిరు వ్యాపారాల సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గు రిజ రామచంద్రం,AIYF జిల్లా ప్రధాన కార్యదర్శి తిర్పరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మిక కర్షక హక్కుల సాధన కోసం 139 సంవత్సరాలుగా పోరాడుతున్నది జెండా ఎర్ర జెండా అని గుర్తు చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని లేబర్ కోడుల పేరుతో కార్మిక చట్టాలను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సురిగి చలపతి, పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ zptc గోసుకొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, aitcu మండల అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్ ,md జానీ, కురుమర్తి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పసుపులేటి సరస్ కుమార్ జన్మదిన వేడుకలు





**కడప,విశాలభారతి:**

పట్టణంలోని శ్రీ విజయ సేవ సమితి గురువారం నాడు సరస్ కుమార్ జన్మదిన వేడుకలు తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు నిరాశ్రయలు మధ్యలో జన్మదిన వేడుకలు చెప్పట్టినారు. నిరాశ్రయులు అందరికి కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టినారు. శ్రీ విజయ సేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సరస్ కుమార్ తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ ఏదరికో పేద ప్రజలకి ఇంటి పెద్దా కొడుకుగా వారికీ అన్ని విధాలుగా సహాయాలు చేస్తూ గత 44 సంవత్సరాలు నుండి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ని స్థాపించి కడప జిల్లా ప్రజల ఆరాధ్య దేవుడిగా పూజిస్తారు ఎవ్వరికి ఏ సహాయం అవసరం వచ్చినా ఈ ఇంటి తలుపు తట్టితే అంత మంచి జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పసుపులేటి వినోద్, పసుపులేటి శ్రీనివాసులు, షేక్ అలీ, శామీర్ బాషా, బండారు సురేంద్ర, చిన్న వీరయ్య పసుపులేటి శ్రీనివాసులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# సుధీర్ రెడ్డితో తనకు ప్రాణహాని ఉంది

- బెదిరింపులకు పాల్పడిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పై కాంగ్రెస్ నేత గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ లో గ్రంథాలయ భవన నిర్మాణ భూమి పూజ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. వెళ్ళిపోతూ చంద్రశేఖర్ రెడ్డి ఎక్కడ ..? అతని సంగతి చూస్తానంటూ కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడినట్లు చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. రౌడీ షీటర్లు, డ్రగ్స్ బ్యాచ్ లతో కలిసి సుధీర్ రెడ్డి తనపై దాడి చేయాలని ప్రయత్నం చేస్తున్నాడని, సుధీర్ రెడ్డితో తనకు ప్రాణహాని ఉంది అని, తనకు , తన కుటుంబానికి ఏమైనా జరిగితే సుధీర్ రెడ్డిదే బాధ్యత అని పేర్కొన్నారు. ఇటీవల హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ని అవమానిస్తూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై.. ఆమెతో కలిసి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో మహిళా కమిషన్ కు వెళ్లి సుధీర్ రెడ్డి పై ఫిర్యాదు చేసినందుకే తనపై కోపం, పగ పెంచుకొని దాడులకు యత్నిస్తున్నాడని చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై బెదిరింపులకు పాల్పడిన సుధీర్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.




# పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

- కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

**-కూకట్ పల్లి,విశాలభారతి:**

జమ్మూకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా కేపీహెచ్బి కాలనీ 9 వ ఫేస్ నుండి ఫోరమ్ సర్కిల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సూర్య ఉదయం తెలుగు దినపత్రిక ఎడిటర్ బాషా, సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో కేపీహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, ఎస్ ఎస్ ప్రాపర్టీస్ డైరెక్టర్ తాజుద్దీన్, స్థానిక విలేకరుల తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం హెయమైన చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించాడం జరిగింది. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదని, వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని తెలియచేసారు.

అనంతరం తాజుద్దీన్ మాట్లాడుతూ దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని అని అన్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం జేఎన్టీయూ హెచ్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు ఎర్రవెల్లి జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిని ఖండిస్తునామాని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఎలాంటి నిర్ణయమైన మేమంతా కట్టుబడి ఉంటామని అన్నారు. మరో సారి ఇలాంటివి పునరావృతం కాకుండా పాకిస్థాన్ ఉగ్రవాదులకు సరైన బుద్ధి చెప్పాలని వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఒకవేల యుద్ధమే ప్రకటించిన విద్యార్థి నాయకులం అందరం కూడా భారతీయులుగా యుద్ధంలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు జీ ఎల్ ఎన్ రెడ్డి, ఆర్ కే చౌదరి, శ్రీకాంత్, విలేకరులు కిరణ్, క్రాంతి కుమార్, దుర్గ ప్రసాద్, మహేందర్, రమేష్ యాదవ్, కోటేష్, పలు హాస్టల్ లోని యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, అజ్మీరా హరి సింగ్ నాయక్ దాసరి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో...పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలలో మే డే 139వ వేడుకల సందర్భంగా సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ కార్మిక సంఘం జెండాలు ఎగురవేసిన... సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ చికాకో పట్టణం లో జరిగిన కార్మికుల లాంగ్ మార్చ్ లో తడిసిన ఎర్రజెండా నేటికీ 139 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని వారి త్యాగల ఫలితమే నేడు కార్మిక చట్టాలనీ గుర్తు చేశారు, నాటి కార్మిక చట్టాలను సరిగ్గా అమలుపరచకుండా పాలకులు కుట్ర పన్నుతున్నారని, కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టిస్తున్నారని, వారికి రావాల్సిన బీమా సదుపాయం కల్పిస్తాలేరని, పోరాడి సాధించిన చట్టాలు తుంగలో తొక్కి, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలతో భయపెడుతున్నారని ఆవేదన చెందారు, ప్రస్తుత తరుణంలో దేశంలోని అన్ని వామపక్ష ఏకం కావాలని ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,ఏఐటీయూసీ నాయకులు కేతరాజు నరసింహ, పొన్నాల యాదగిరి, వట్టి నవనీత, కాటి అరుణ, ప్రజానాట్యమండలి కళాకారులు దిగోజు వేణుగోపాల్ చారి ఆధ్వర్యంలో ఆటపాటలతో అలరించారు.



# ఓయూ ఎన్ జి ఓఎస్ అధ్యక్షుడుగా జి.శంకరయ్య

**విశాలభారతి, ఓయూ:**

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ జి ఓ ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపేట భీమయ్య పదవీ విరమణ చేసిన నేపథ్యంలో నూతన అధ్యక్షుడిగా ఓయూ గెస్ట్ హౌస్ లో సూపరింటెండెంట్ గా, ఉపాధ్యక్షుడు గా పనిచేస్తున్న అసోసియేషన్ గుమ్మకొండ శంకరయ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.జి.నరేష్ రెడ్డి లిఖితపూర్వకంగా లేఖను అందజేశారు. అనంతరం రిజిస్ట్రార్ నూతన అధ్యక్షుడికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ నుండి ఎస్.విజయ్ కుమార్ పదవీ విరమణ చేసిన సందర్భంగా సంఘం ప్రస్తుత ఆర్గనైజింగ్ సేకరేటరీ గా పనిచేస్తున్నగా పనిచేస్తున్న అబ్దుల్ జలీల్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరిని గురువారం మూడు ఓయూ బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

- చికాగో స్ఫూర్తితో కార్మికులుఉద్యమించాలి.
- ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**మేడిపల్లి,విశాలభారతి:**

ఉప్పల్ డిపో వద్ద ఏఐటీయూసి అనుబంధ రంగం ఆర్టీసీ ( ఎంప్లాయిస్ యూనియన్) ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే) సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ అరుణపతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ. 1886లో అమెరికా, చికాగో లోని "హే" మార్కెట్ లో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేసి మరణించిన వారికి గుర్తుగా మే 1 న ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు విశ్వమంతా ముందుకు నడిపించేవాడు కార్మికుడు. తన చెమట చుక్కలను, రక్త మాంసాలను, కరిగించి పనిచేస్తేనే ప్రపంచం ముందుకు కదులుతుందని కొనియాడారు.

స్థానికంగా ఉన్నటువంటి ఉప్పల్ డిపో , చెంగిచెర్ల డిపోలో పని చేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ సంఘాలు లేకపోవడంతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కార్మికుల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేరు, ఎటువంటి సమయపాలన లేకుండా, ఎక్కువ కిలోమీటర్లు తిప్పుతూ కార్మికుల భద్రతను పట్టించుకోవడం లేదు. సరైన మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రశ్నించే వారిని ఇబ్బందులు గురిచేస్తున్నారు. కావున అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి. లేని యెడల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె. లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ బి. ధనుంజయ్,ఉప్పల్ డిపో కార్యదర్శి సిహెచ్ కృష్ణ, సహాయ కార్యదర్శి బాల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ శక్తి అవార్డు అందుకున్న నరసింహారెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:**

ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డును అందుకున్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నగరంలోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నరసింహారెడ్డి మాట్లాడుతూ కార్మిక రంగంలో అందించిన సేవలను గుర్తించి కార్మిక శాఖ అధ్వర్యంలో అందించే శ్రమ శక్తి అవార్డు కోసం తనకు ఎంపిక చేయడం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత 20 సంవత్సరాలుగా సంగారెడ్డి జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. అవార్డు ఎంపికకు సహకరించిన అఖిల భారత ఐఎన్టియుసి అధ్యక్షులు డా. జీ. సంజీవ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మెన్ జనక్ ప్రసాద్ లకు రాష్ట, జిల్లా ఐఎన్ టియుసి కార్యవర్గానికి నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# జనన,మరణ రికార్డులతో ఓటర్ల జాబితా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఓటర్ల జాబితాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, ఓటింగ్ ప్రక్రియను మరింత సౌకర్యంతంగా మార్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం కీలక నిర్ణయం తీసుకున్నది.జనన,మరణ రికార్డులతో ఓటర్ల జాబితాఅనుసంధానించనున్నట్లు వెల్లడించింది. మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది. నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ERO) సకాలంలో అందే అవకాశం ఉందని.. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ జనరల్ నుంచి వచ్చిన సమాచారంతో వెంటనే బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారాన్ని ధ్రువీకరిస్తారని ఈసీ తెలిపింది.దాంతో చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి వేగంగా తొలగించేందుకు అవకాశం ఉంటుంది. ఎన్నికల నిబంధనలు 1960 ప్రకారం.. జనన, మరణాల నమోదు చట్టం 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారం తెలుసుకునేందుకు వీలుందని చెప్పింది. అలాగే, ఓటర్ల సీనియర్, ఫ్టార్ నంబర్ స్లిప్‌లో ప్రముఖంగా కనిపించేలా ఓటర్ స్లిప్‌ని సవరించింది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
02.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## జమ్ము కశ్మీర్‌లోనే పెహల్‌గామ్ ఉగ్రవాదులు

**తరువాయి భాగం:** వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా వెల్లడించాయి. ఒకవేళ భద్రతా బలగాలు వారిని గుర్తించి కాల్పులు జరిపితే.. కవర్ ఫైర్ చేసేలా మరింతమంది ముష్కరులను వీరికి బ్యాకప్‌గా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సదరు వర్గాలు గుర్తించాయి. ఆహార సామగ్రితోపాటు ఇతర ముఖ్యమైన వస్తువులను తమవెంట తీసుకెళ్లినట్లు గుర్తించామని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ కాలం గడిపినా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లూ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు దక్షిణ కశ్మీర్ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



## కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**తొర్రూరు, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో మే డే ను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘమైన ఐఎన్టీయూసి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి సోమేశ్వరరావు,మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్ లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల సంక్షేమమే ద్వేయంగా పనిచేస్తున్నారని తెలుపుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులను ప్రతి సంవత్సరం మే డే రోజున సత్కరించుకోవడం మనకు గర్వకారమని పేర్కొంటూ కార్మికులు లేని ప్రపంచాన్ని ఊహించలేమని, దేశానికి కార్మికులే వెన్ను దన్ను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాడ వాడలో ఎర్రజెండా రెపరెపలు

**మణుగూరు, విశాలభారతి:**

హక్కుల సాధన కోసం తుపాకి గుళ్ళకు ఎదిరేగిన కార్మికులు, ఉరికంబాలెక్కిన నాయకులు, నేడు సాధించుకున్న రక్షణ కోసం మే 20న మరోసారి సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా 14 గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో సిపిఎం ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ వివిధ పని ప్రదేశాలలో సింగరేణి కాలర్స్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు సమితి సింగారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు,అశోక్ నగర్, సంతోష్ నగర్, లంక మల్లారం, ముత్యాలమ్మ నగర్, హమాలి కార్మికులు మణుగూరు, సాంబాయి గూడెం, పగిడేరు, శాంతినగర్, గొల్ల కొత్తూరు, తిర్లాపురం మున్సిపాలిటీ కార్మికులు మరియు వివిధ ప్రాంతాలలో ప్రజలు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రద్దుచేసిన నాలుగు కోడ్ లు తీసుకురావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతిన్నారన్నారు. కార్మిక హక్కులు, ప్రజాస్వామ్యం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మేడే వారోత్సవాలను ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కోడిశాల రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, ఆల్లె సుధాకర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు హైమావతి, కోండ్రు గౌరీ, ములకల ఉత్తం, కుంజా పసునూరి సంజీవరెడ్డి కుంజరాజా, కుంజ నరసింహారావు, టేకుల సత్యవతి, పల్లె చంద్రయ్య, ఆర్. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో సబ్మిట్ చేయాలి

- ఎంపీడీవో సరోజ

**గరిడేపల్లి, విశాలభారతి:**



నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సరోజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడు పథకంలో అందుబాటులో ఉన్న యూనిట్లపై ఆన్లైన్లో అప్లై చేసిన ఆ దరఖాస్తు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లో సబ్మిట్ చేయాలన్నారు. సంబంధిత సిబ్బంది దరఖాస్తుల వివరాలను కులాల వారీగా రిజిస్ట్రార్లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు 3400 మంది యువతీ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేశారని,2820 దరఖాస్తులు కార్యాలయానికి అందాయని, ఇంకా మిగిలన 580 దరఖాస్తులు కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 2 గంటల వరకు అందించాలని కోరారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం

**తొర్రూరు, విశాలభారతి:**

భారతీయ జనతా పార్టీ తొర్రూర్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో తొర్రూరు బస్టాండ్ సెంటర్లో తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో కులగణనకు ఆమోదం తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నుండి భారతదేశంలో కులగనన జరగలేదని కానీ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల గణనకు క్యాబినెట్ ఆమోదం తెలపడం జరిగింది. భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు అభ్యుదయం వైపు అడుగులు వేయాలని భారతీయ జనతా పార్టీ బలంగా కోరుకుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగిందని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ పల్లె కుమార్,అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్,విజయ్ కుమార్, జలగం రవి,గట్ల భరత్, తాటికొండ జగదీష్, పప్పు శెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పేషంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, విశాలభారతి:**



పేషంట్లకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాడు మణుగూరు వంద పడకల హాస్పిటల్లో మేడే సందర్భంగా శానిటైజ్ కార్మికులకు బహుమతులు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం విచ్చేసి కార్మికులకు బహుమతులు అందజేసారు. అనంతరం హాస్పటల్లో సెమీ ఆటోమేటిక్ యనలేజర్ బయోకెమికల్ మిషన్ మరియు నూతన ఫ్రిడ్జ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే సందర్భంగా శానిటైజ్ కార్మికులకు బహుమతులు అందజేయడం చాలా సంతోషకరమని వంద పడకల హాస్పిటల్ ను సొంత ఇల్లుల ప్రతిరోజు సుబ్రపరుస్తూ పేషెంట్లను సొంత కుటుంబ సభ్యుల పలకరిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారని కరోనా కష్టకాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా పరిశుద్ధ కార్మికులు చేసిన సేవలు మరువలేమని తెలియజేశారు. హాస్పిటల్లో వైద్యులు పేషంట్లకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని వైద్యుల కోరిక మేరకు హాస్పటల్లో డాక్టర్లను పెంచుకున్నామని ప్రతిరోజు ఓపీ సంఖ్య క్రమంగా పెరుగుతుందని కొత్తగా మన హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ ను నిర్మించుకున్నామని ఈ నెలలో 50 మందికి పైగా గర్భిణీ స్త్రీలకు డెలివరీ చేసారు అని ఇదే విధంగా మెరుగైన వైద్యం ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వైద్యులు,నర్సులు, పరిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**తిరుమలగిరి, విశాలభారతి:**

మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో గురువారము ఘనంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేయడమే ఎర్రజెండా లక్ష్యమని, నేటి యువత కమ్యూనిజం వైపు మొగ్గు చూపాలని, అసమానతలు లేని సమాజం వైపు ముందడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో కమ్యూనిజంకు గొప్ప చరిత్ర ఉందని , దాని అందిపుచ్చుకొని ముందు తరాలకు చేరేవేయవలసిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తిపిరాల శ్రీకాంత్, మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎల్లముల కొమురెల్లి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, తొండ రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కనుక అశోక్, బోండ్ల వెంకన్న, జంపాల శ్రీను, నాగుల గాని మల్లయ్య, ముత్యాల యాకస్వామి, ఎల్లంల సైదులు , ఎల్లంల కొమురయ్య , కుదురుపాక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌లు రద్దయేంతవరకు పోరాడుదాం

- గంట నాగయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి

**నూతనకల్, విశాలభారతి:**

మోడీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేస్తూ కార్మిక వర్గానికి ద్రోహం చేస్తుందని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు.139వ మే డే పోరాట దీక్ష దినం సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భవన నిర్మాణ కార్మికులు, గ్రోమోర్ వద్ద హమాలీ కార్మికులు,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురుగా గ్రామపంచాయతీ, హమాలీ కార్మికులు, బస్టాండ్ వద్ద తోపుడు బండ్ల కార్మికులు ఐఎఫ్ టి యు జండాలను ఎగరవేశారు. అదేవిధంగా లింగంపల్లి, తాళ్ళ సింగారం ఎడవల్లిలో భవన నిర్మాణ కార్మికులు, చేపకుంట్ల గ్రామంలో మిషన్ భగీరథ కార్మికులు ఐ ఎఫ్ టి యు జెండాలను ఎగరవేశారు. అనంతరం ఐఎఫ్ టి యు మండల కార్యాలయం, గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో మేడే సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మికుల జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, కనీస వేతనాలను అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. గతం నుండి కొనసాగుతున్న ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా కార్పొరేట్లకు తలొగ్గిన మోడీ ప్రభుత్వం 12 లేదా 13వ గంటలు పనిచేయాలని చెప్పడం ను తీవ్రంగా వ్యతిరేకించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఆ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమ అమ్మకాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఆటో,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, దాసరి శ్రీనివాస్, పచ్చిపాల లింగయ్య, మూరగుండ్ల మధు,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్కే బాబ్ జానీ, గ్రామ అధ్యక్షులు వీరమల్ల శ్రీనివాసు, హమాలీ యూనియన్ అధ్యక్షులు మరికంటి సైదులు, సత్తయ్య, తోపుడు బండ్ల కార్మికులు వెంకటమ్మ, కలమ్మ, భద్రమ్మ, మిషన్ భగీరథ అధ్యక్ష కార్యదర్శులు లంజపల్లి రమేష్, బత్తుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను తిప్పికొట్టండి

**మద్దూరు, విశాలభారతి:**



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేడే సందర్భంగా గురువారం మద్దూరు మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కొండా నర్సింహులు 139వ మేడే జెండా ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ,సాంఘిక భద్రత,తగిన వేతనాలు అందుతున్నాయన్నారు.మిగతా 40కోట్ల మంది శ్రమజీవులకు సరిపడా వేతనాలు,జీవనభద్రత లేదన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి,అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టుబానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికుల రెగ్యులరైజేషన్, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ,సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ మండలంలో 139వ మేడే కార్యక్రమాలను విస్తృతంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐపికెఎంఎస్ కొండా నర్సింహులు,పార్టీ మండల నాయకులు అంజి, శ్రీహరి, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్టీయుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే

**శాలిగౌరారం, విశాలభారతి:**

మండలం కేంద్రంలోని ఐఎన్టియుసి ఆధ్వర్యంలో గురువారం మే డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మే డే సందర్భంగా జెండాను ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు బందెల శ్రీనివాస్ ఎగరవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలి అన్నారు. కార్మికులకు ఐఎన్టీయూసీ అండగా ఉంటుందని అన్నారు. కార్మికులంతా ఐక్యమై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి ,వైస్ చైర్మన్ నరిగే నరసింహ ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండపల్లి కొమురయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ ,మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్, కట్టంగూరి సురేందర్ రెడ్డి వడ్లకొండ పరమేష్,లోడంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టంతో కాక... ఇష్టంతో చదివింది..

- పది ఫలితాల్లో 565 మార్కులు.. గణితంలో 100/100..
- బ్రాంచ్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ భవానీ

**పెద్ద అంబర్పేట్ విశాలభారతి:**



కష్టంతో కాక ఇష్టంతో ఆ విద్యార్థి చదివింది. తాను అనుకున్న మార్కులు సాధించింది. అందరితో శభాష్ అనిపించుకుంటున్నది ఐతగోని నిహారిక. బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో గణితంలో 100/100, మిగిలిన సబ్జెక్టుల్లో లాంగ్వేజ్‌ల్లో వరుసగా 93, 90, 96.. సైన్స్ 94, సోషల్ 92.. మొత్తం 600 మార్కులకు 565 మార్కులు సాధించింది. దీంతో విద్యార్థి కుటుంబ సభ్యుల ఆనందాలకు అవధుల్లేవు. అంతేకాక పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన నిహారికను వనస్థలిపురం నారాయణ బ్రాంచ్ ప్రిన్సిపాల్ భవాని అభినందించారు భవిష్యత్‌లో మరింత ఉన్నతంగా రాణించాలని సూచించింది.

# డా. రామవత్ ప్రకాష్‌కు ఓయూ డాక్టరేట్

- గిరి పుత్రుడుకి ఓయూ డాక్టరేట్



విశాలభారతి,ఓయూ:

ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో సీనియర్ ప్రొఫెసర్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, మరియు పాలమూరు యూనివర్సిటీ మాజీ వీసీ , సీనియర్ ప్రొఫెసర్ ఎల్బీ. లక్ష్మి కాంత్ రాథోడ్ పర్యవేక్షణ లో పీహెచ్డీ పూర్తి చేసినందుకు గాను రామవత్ ప్రకాష్ కి ఓయూ డాక్టరేట్ ప్రధానం చేశారు. " ఎలైట్ మెల్ ఖోఖో ప్లేయర్స్ మేటార్ ఎబిలిటి మరియు ప్లేయింగ్ ఎబిలిటిస్ పై సర్క్యూట్ ట్రైనింగ్ మరియు స్పీడ్ ట్రైనింగ్ ప్రభావం " అనే అంశంపై ప్రకాష్ తన పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేశారు.డా.ప్రకాశ్ సంగారెడ్డి జిల్లా ,పుల్ కల్ మండల పరిధిలో లాల్ సింగ్ నాయక్ తండా లో లెట్ హీర్యా నాయక్, రుక్కి బాయి దంపతుల పుత్రుడు మారుమూల తండాలో జన్మించిన ఓయూ డాక్టరేట్ అందుకోవడం పట్ల ఆచార్యులు, విద్యార్థులు అయినను అభినందించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడే మేడే సకల దేశ కార్మికుల పండగ



కొడకండ్ల, విశాలభారతి:

జనగామ జిల్లా నర్సింగాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు అధ్యక్షుని ఆధ్వర్యంలో జెండా ఎగరవేసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురుగు సోమయ్య మాట్లాడుతూ కార్మికులు లేనిదే ఏ పని సాధ్యం కాదు అనే విషయాన్ని గుర్తు చేస్తూ శ్రామికుల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఈదుల వెంకన్న మట్టె అంజయ్య పడమటింటి వెంకటేష్ గోపాల్ దాస్ శ్యాంసుందర్ ప్రసాదు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి ఖబడ్దార్

- నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి.
- ప్రవర్తన మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారు.
- సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.



సూర్యాపేట,విశాలభారతి:

జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ , సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వ్యవసాయ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం సూర్యాపేట లో జరిగిన మీడియా సమావేశంలో వేణారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని, జగదీష్ రెడ్డి సూర్యాపేటలో తిరగకుండా అడుగడుగునా నిరసనలు తెలియజేస్తామని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చరిత్ర తెలుసుకోకుండా జగదీష్ రెడ్డి అనుచితమైన వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. జగదీష్ రెడ్డి జీవితచరిత్ర అందరికి తెలుసని, హుజూర్ నగర్ లో డిపాజిట్ కోల్పోయి, సూర్యాపేట కు వచ్చి అదృష్టం బాగుండి, ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రిగా పనిచేసి వేల కోట్లు సంపాదించావని, గత ఎన్నికలలో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసి గెలిచారని అన్నారు. కెసిఆర్ లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడు సంవత్సరాలకే క్రుంగిపోయిందని, 32 కోట్లతో జగదీష్ రెడ్డి కట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎందుకూ పనికిరాకుండా పోయిందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సైన్యం లో పనిచేసి మిగ్ విమానాలు నడిపారని, రాష్ట్రపతి కి సెక్యూరిటీ ఆఫీసర్ గా పనిచేశారని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరు సార్లు ఎమ్మెల్యే గా, ఒకసారి ఎంపిగా, పిసిసి అధ్యక్షులు గా పనిచేశారని, అటువంటి నాయకుని మీద జగదీష్ రెడ్డి చులకన చేస్తూ మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిందని, 8066 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా 5049 కేంద్రాలు, ఐకెపి ల ద్వారా 2464 కేంద్రాలు, ఇతర కేంద్రాలు 553 ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారని, అందులో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, 35 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లు, 35 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు వడ్లు కొనుగోలు చేశామని, సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. పేదలు కూడ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ దుకాణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం తీసుకోని పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.





# దేశ వ్యాప్తంగా కులగణన కాంగ్రెస్ విజయమే

- దేశానికే దిక్సూచిగా మారిన తెలంగాణ సర్కార్
- జనగణనతో కులగణనను స్వాగతిస్తున్నాం
- తెలంగాణ పద్ధతిలో సంపూర్ణ గణన చేపట్టాలి
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- సీఎం నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న నీలం

పటాన్ చెరు,విశాలభారతి

దేశ వ్యాప్తంగా జరిగే జనగణనతో పాటు కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ విజయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో కులగణనను చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచి దేశవ్యాప్తంగా కులగణనకు బాటలు వేసినందుకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పూల బొకే అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలని సదుద్దేశంతో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బీసీ కుల గణన కోసం గొంతు ఎత్తాడని వివరించారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కులగణన చేపట్టడంతో పాటు అసెంబ్లీలో తీర్మానం చేసి దేశానికి దిశా నిర్దేశం చేస్తూ దారి చూపాడని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. రేవంత్ రెడ్డి చొరవతోనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కోసం నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. జనగణన తో పాటు కుల గణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో కుల గణన చేపట్టిన విధానంలోనే దేశవ్యాప్తంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ తరహాలో తెలంగాణలో పాలనను కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను యావద్దేశమే గర్విస్తుందన్నారు. బీసీ కుల గణన చేపట్టి అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు బిల్లు పెట్టీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుని దేశవ్యాప్తంగా కుల గణన జరిగేట్లు చర్చ తీసుకుని వచ్చి అనుకున్నది సాధించిన రేవంత్ కు బీసీ వర్గాలు ఋణపడి ఉంటాయన్నారు. బీసీ వర్గాల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మండలంలోని కొత్తకొండ గ్రామంలో శివకంఠ మాల కులస్తుల కొత్త పెద్దమనిషి ఎంపికను ప్రస్తుత అధ్యక్షులు సిద్ధమల్ల కుమారస్వామి ఆధ్వర్యంలో సిద్ధమల్ల కృష్ణను ఎంపిక చేశారు. వాటాదారులందరూ కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం బొట్టు పెట్టి, శాలువా కప్పి సన్మానించారు. కృష్ణను ఎంపిక చేయడం పట్ల మాల కులస్తులందరూ హర్ష వ్యక్తం చేశారు.




## ఉత్తమ సేవకుడిగా నగదు పురస్కారం అందుకున్న ఈ బయ్యారం సీఐ

పినపాక, విశాలభారతి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు ఉత్తమ సేవ అవార్డు గురువారం అందుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసులా ప్రజల్లోకి వెలుతూ నిజాయితీకి మారుపేరులా అంకితభావంతో పనిచేస్తూ, ఎలాంటి సవాళ్లు ఎదురైనా, పరిష్కరించే దిశగా.. విధులు నిర్వహిస్తూ.. సి ఐ వేంకటేశ్వర రావు ప్రత్యేక గుర్తింపు సాధించారనే చెప్పాలి. ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల గురించి నిత్యం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారని చెప్పొచ్చు. దొంగతనాలు అగాయిత్యాలు పాల్పడే వారు గంజాయి తరలించే వారిని తమ పోలీస్ సిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకొని కటకటాల్లోకి పంపడంలో ప్రత్యేక నైపుణ్యం కనబరుస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఏజెన్సీ ఏరియా లో ఉత్తమ సేవలకు క్యాష్ రివార్డ్ అందుకున్నందుకు ఆనందంగా ఉందని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన సేవలు గుర్తించి అవార్డు అందించడం పట్ల పోలీస్ సిబ్బంది, పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పల, విశాలభారతి:

మండలకేంద్రానికి చెందిన తోటకూరి గట్టు మల్లుకలమ్మ దంపతుల కుమారుడు సందీప్‌మనస్వి వివాహం మండలకేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈకార్యక్రమంలోమండల,గ్రామకాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను సన్మానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పల, విశాలభారతి:

మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి పరీక్షలలో చక్కటి ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విద్యార్థిని విద్యార్థులను సన్మానించి మీరు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ గౌడ్,మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కబ్జా గురి కాకుండా కాపాడాలి

- హైడ్రాధికారులను కోరిన సాయి నగర్ కాలనీవాసులు

మేడిపల్లి,విశాలభారతి:





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వేనెంబర్ 29, 30 సాయి నగర్ కాలనీ లో వరంగల్ హైవే నుండి కాలనీ లోనికి వచ్చే మున్సిపాలిటీ ముప్పై ఫీట్ల రోడ్డు గత 30 సంవత్సరాల నుండి ఉంది ఈ రోడ్డును చూపించి కాలనీలో పలు అపార్ట్మెంట్లు నిర్మించడం జరిగింది ఈ రోడ్డును చూసి కాలనీలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేశారు ఈ రోడ్డుపై నిత్యం సుమారు వంద కుటుంబాలు ప్రయాణం కొనసాగిస్తారు ఈ రోడ్డులో మున్సిపల్ కార్పొరేషన్ వారు వేసిన డ్రైనేజీ పైపులైను, కరెంటు లైన్, వాటర్ లైన్ ఉంది. ఒకతను తమ ప్లాటని కబ్జా చేసి రోడ్డుకు అడ్డంగా బేస్మెంట్ నిర్మాణం చేస్తున్నాడు. వెంటనే కాలనీవాసులు అందరూ కలిసి దానిని తొలగించాలని మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వకంగా మరియు హైడ్రా కమిషనర్ కు ట్విట్టర్ వేదికగా ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి కబ్జా గురైన ప్రాంతానికి విచ్చేశారు వారి వెంట మున్సిపల్ అధికారులు కూడా వచ్చారు. కాలనీవాసులు వారి వద్ద ఉన్న పత్రాలు హైడ్రా అధికారికి చూపించి రోడ్డు కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరారు రోడ్డుకు అడ్డంగా నిర్మిస్తున్న బేస్మెంట్ ను తొలగించాలని వేడుకున్నారు. వారు సమస్య పరిష్కారం అయ్యే విధంగా చేస్తామని తెలిపారని కాలనీవాసులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రవీణ్ రాథోడ్, జైపాల్ రెడ్డి, యుగంధర్ రావు, సోమయ్య, వెంకటేశ్వరరావు, సత్తిరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటా చారి, అశోక్, తదితరులు పాల్గొన్నారు

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
02.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# మానవాళికి దోపిడీ నుండి విముక్తి కలిగించేది ఎర్రజెండా పోరాటాలే

- మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు ఉధృతం చేయాలి.
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపు.

**సూర్యాపేట,విశాలభారతి:**

ప్రపంచ మానవాళికి దోపిడి నుండి విముక్తి మార్గం కలిగించేది ఎర్రజెండా పోరాటాలె అని కార్మికులు, కర్షకులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఈరోజు మేడే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో అమె ఎర్రజెండా ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి అమలవుతున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల గా మార్చి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటుందని అన్నారు. దేశంలో అమలవుతున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వామపక్ష మార్గాలే ప్రత్యామ్నాయమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య సామ్యవాద విలువలకు తిలోదకాలు ఇచ్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ దేశంలోని మేధావులు అభ్యుదయవాదులు ప్రశ్నించే శక్తులు జర్నలిస్టుల పైన హత్యలు దాడులు దౌర్జన్యాలు చేస్తుందని తెలిపారు. ప్రశ్నించే శక్తులను అంతమందిస్తూ కొంతమంది మత ఉన్మాదాన్ని ప్రేరేపిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు పెంచి పోషిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ఏలూగురి గోవిందు, వీరబోయిన రవి,మద్దెల జ్యోతి, నాయకులు మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి నూతన కమిషనర్ కర్ణన్ ను కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి**




గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జిహెచ్ఎంసి) నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆర్.వీ. కర్ణన్ ను రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కార్పొరేటర్ కోరారు.

### ఘనంగా సూర్యాపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

# దండి రమేష్ జన్మదిన వేడుకలు

- పండుగ వాతావరణం తలపించిన యండ్లపల్లి గ్రామం
- స్నేహ నిలయంలో అన్నధానం

**సూర్యాపేట,విశాలభారతి:**





సూర్యాపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్ జన్మదిన వేడుకలు గురువారం ఆయన స్వగ్రామైన సూర్యాపేట మండల పరిధిలోని యండ్లపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి సూర్యాపేట మండలం లోని పలు గ్రామాల ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పూల మాలలు, శాలువాలతో దండి రమేష్ కు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. దింతో యండ్ల పల్లి గ్రామంలో పండుగ వాతావరణం తలపించింది. అదే విధంగా దండి రమేష్ అభిమానులు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భాషా నాయక్ తండ సమీపంలో గల స్నేహా నిలయంలో వృద్ధులకు, అనాధలకు అన్నదానం చేశారు. డిసిసి ఉపాధ్యక్షులు కుంట్ల వెంకట నాగిరెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి తిరుమల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతంగి మల్సూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జన్మదిన వేడుకలలో దండి రమేష్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.
- మెడికల్ అండ్ హెల్త్ ఐఎన్ టియుసి -3194 ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు.

**సూర్యాపేట,విశాలభారతి:**

మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారికి ఎల్లవేళలా అండగా వుంటానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. తాళ్లగడ్డలోని మెడికల్ హెల్త్ అసోసియేషన్ ఐఎన్ టియుసి 3194 యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన మేడే వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఐఎన్ టియుసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ పాలనలో మెడికల్ హెల్త్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొని యూనియన్ కార్యాలయం కాపాడుకుంటూ.. బిఆర్ ఎస్ సంఘాల నాయకుల ఆగడాలను అడ్డుకుని ధైర్యంగా నిలిచారని అన్నారు. మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడుతానని అన్నారు. ప్రతి సంవత్సరం మెడికల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగే మేడే వేడుకలలో మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొనేవారని, ఈ సంవత్సరం కొంత అనారోగ్యం కారణంగా వారు రాలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి 3194 యూనియన్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి యూనియన్ నాయకులు పనులపై వెళితే అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, గతంలో బిఆర్ ఎస్ పాలనలో బిఆర్ ఎస్ నాయకులు చెప్పినట్లు అధికారులు పనిచేశారని, ఇప్పుడు మాత్రం ప్రతి పనికి రూల్స్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాగుల వాసు, పందిరి మల్లేష్, గండూరి రమేష్, ఆలేటి మాణిక్యం, చెంచల నిఖిల్, నర్సయ్య యాదవ్, సంజయ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు మనోజ్ రెడ్డి, దేశగాని పాపయ్య గౌడ్, సముద్రాల సూరి, శ్రీనివాస్, రాజ్ కుమార్, చంద్రశేఖర్ రాజు, రమేష్, ప్రేమ్ కుమార్ , సైదులు, వెంకటరమణ, పద్మ, వీరమ్మ, సుభద్ర, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

- ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- లేని ఎడల ఆమరణ నిరాహార దీక్షకు చేస్తా
- తెలంగాణ ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు ఆనగంటి కృష్ణ

**మునుగోడు,విశాలభారతి:**



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షులు ఆనగంటికృష్ణ కోరారు బెస్తవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల త్వరలోఅమర నిరాహార దీక్ష చేస్తామని వారు అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నఉద్యమకారులను పట్టించుకోలేదు గౌరవించే లేదు ఎన్నో అవమానాలు పడ్డారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదు వెంటనే ఉద్యమకారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు కేసుల పాలై ఎంతో ఇబ్బందుల గురయ్యారు. తెలంగాణ ఉద్యమం సమయంలో తమ ప్రాణాలు లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమ కోసం ఎంతో పోరాటం చేశామని అన్నారు ఇప్పుడు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో 250 గజాల స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఆమారా నిరాహార దీక్ష చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.




## కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు చేయాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో ఘనంగా మేడే కార్మిక దినోత్సవ వేడుకాలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు చేయాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి అన్నారు. మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో గురువారం కార్మిక జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని చెప్పారు. కార్మిక చట్టాలని కలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మిక లోకం తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, నాయకులు రాజు, భాస్కర్, ప్రేమ్ కుమార్, జహంగీర్, నగేష్, రవికుమార్, సంతోష్, కర్ణాకర్ రెడ్డిz కృష్ణ, జంగయ్య, వెంకటేష్, భరత్ రెడ్డి, శ్యామ్ లాల్, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు జియావుద్దీన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



### ప్రభంజనం సృష్టించిన

# మెగాసిటీ స్కూల్ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ సుబ్బా రెడ్డి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ లోని మెగా సిటీ స్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలను స్థాపించినప్పటి నుంచి రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న మెగా సిటీ స్కూల్ విద్యార్థులు వరుసగా ఈ ఏడాది కూడా పదవ తరగతి ఫలితాలలో తమ సత్తా చాటారు. హయత్ నగర్ డివిజన్ లోనే 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించిన ఏకైక విద్యాసంస్థ మెగా సిటీ స్కూల్ నుండి మొత్తం 39 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకగా అందులో 450 మార్కులు పైగా 19 మంది మార్కులు సాధించారు. ఫలితాలలో మొత్తం 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుబ్బా రెడ్డి మాట్లాడుతూ... ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమే నని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వాసు, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## సత్తా చాటినలయోలా మోడల్ హై స్కూల్ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్,
- కరస్పాండెంట్ కొత్త రవీందర్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

కుంట్లూరులోని లయోలా మోడల్ హైస్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలను స్థాపించినప్పటి నుంచి రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న లయోలా మోడల్ హైస్కూల్ విద్యార్థులు వరుసగా ఈ ఏడాది కూడా పదవ తరగతి ఫలితాలలో తమ సత్తా చాటారు. విద్యార్థిని కేఎస్.హన్సిని 600 మార్కులకు గాను 545 మార్కులతో సత్తా చాటింది. మొత్తం 52 మంది విద్యార్థులకు గాను 10 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు. ఫలితాలలో మొత్తం 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్, కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని తెలిపారు.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్, కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్, ప్రిన్సిపాల్ బద్దం శైలజా రెడ్డి, పీఆర్వో అమృత, టీచర్లు తదితరులు సన్మానించారు.



బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని ఏన్.జి.ఓస్ కాలనీ లైబ్రరీ గ్రౌండ్ లో నూతన గ్రంథాలయం నిర్మాణం కొరకు దాదాపు 1కోటి 95లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. లైబ్రరీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ , శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కార్పొరేటర్లు లచ్చి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, యన్.జి.వోస్ కాలని సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు

**ఎల్బీనగర్ విశాలభారతి:**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
02.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# పదిలో మెరిసిన ప్రభుత్వ కుసుమాలు

- అభినందనలు తెలిపిన ఎంఈఓ శంకర్ రాథోడ్

విశాలభారతి,హైదరాబాద్:
బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లోరంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు కార్తికేయ 553, పప్పిశెట్టి కార్తీక్ 581, మానస 551 ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలు బలోపేతం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే తక్కువ మార్కులు వస్తాయనేది కేవలం అపోహ మాత్రమేనని అన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ అభివృద్ధి

- సాయి ప్రసాద్ గౌడ్

సికింద్రాబాద్,విశాలభారతి:
బిజెపి బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ అధ్యక్షతన డివిజన్ లోని బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది.ఈ సమావేశంలో మే 5న సాయంత్రం 4 గంటలకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి,కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కాబోయే అంబర్పేట ఫ్లైఓవర్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7 (ఏడు )వేల కోట్ల రూపాయలతో రహదారులు,ఫ్లైఓవర్లు,వంతెనలు , ఎక్స్ప్రెస్ వేలు, ప్రారంభిస్తారని. డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు.అంబర్పేట మున్సిపల్ మైదానంలో జరిగే బహిరంగ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బౌద్ధ నగర్ డివిజన్ నుండి పోలింగ్ బూతు వారీగా అధిక సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమము విజయవంతం చేయవలసిందిగా జిల్లా అధికార ప్రతినిధి ప్రభుగుప్త తెలపడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు రఘు,సంపత్,చైతన్య,కుమార్, ఓములు, సుధాకర్, నవీన్, రాజు, పాండు, నాగమణి, సురేష్, శీను,సతీష్, స్టవ్ సత్తి తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి ఆరోగ్యమైన యువతనే రక్ష

- ఎంఎల్సి వాణి దేవి.

సైదాపూర్ విశాలభారతి:
డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో భాగంగా మొదటి రోజు గురువారం మండలంలోని వెన్నంపల్లి, లస్మన్నపల్లి, సోమారం,బూడిదపల్లి, ఆరెపల్లి,ఎక్లాస్పూర్, దుద్దెనపల్లి గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర స్వశక్తి మహిళలతో ర్యాలీలతో కొనసాగింది.దుద్దెనపల్లిలో జరిగిన డ్రగ్స్ అవగాహన సభలో ఎంఎల్సి వాణి దేవి మాట్లాడుతూ స్వామి వివేకానంద పేర్కొన్నట్లుగా ఆరోగ్య మైనటువంటి యువతనే దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదని,దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్,రాజుగుర్, సుఖదేవ్ లాంటి యువతను నేటి యువత ఆదర్శంగా తీసుకుని స్వంతంగా ఎదుగుతూ దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పేర్కొన్నారు. యువత మత్తుకు మద్యానికి ఇతర చెడు వ్యసనాలకు బానిసలై అర్ధాంతరంగా చనిపోవడం, రాను రాను దేశంలో యువత యొక్క సంఖ్య గణనీయంగా తగ్గే ప్రమాదము ఉందని విచారం వ్యక్తం చేశారు. యువత లేని దేశం వృద్ధాప్యంతో ఉన్న ముసలి వాళ్ళతో శత్రుదేశాలకు ఒక అవకాశం కల్పించిన వాళ్ళం అవుతామని,చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్క వారసులమైన మహిళలమే మన పిల్లలను చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ లాంటి మత్తు మహమ్మారిని మన గ్రామాల్లోకి రాకుండా పోరాటం చేసి యువతను కాపాడి,దేశం యొక్క సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని మన మహిళ లోకాన్ని కోరుచున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కుమారస్వామి, జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ లక్ష్మారెడ్డి,జెఎసి కోఆర్డినేటర్ సారయ్య, తిరుపతి,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, సి సి లు అనపురం రమేష్, పరుశరాములు,మాజీ సర్పంచులు సోమారపు రాజయ్య, కొత్త రాజిరెడ్డి, తాటిపల్లి యుగేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మట్టెల రవీందర్,సమాఖ్య అధ్యక్షురాలు సమ్ము రజిత, పైసరు కుమారస్వామి, జగదీష్, కుమారస్వామి, ఆశీర్వాదం, ప్రభాకర్, రాజేందర్, హరీష్,వీరన్న,సీసీ లు విఓఏలు జుబేదా, శ్రీలత, సరిత,రమ, యదలక్ష్మి, హేమలత, హైమావతి, సునిత,విఓ అధ్యక్షులు రజిత, రాజ్యలక్ష్మి, కీర్తన,ఫౌజియ,మానస,స్వశక్తి సంఘాల లీడర్లు,సభ్యులు గ్రామస్థులు,పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ తహసిల్దార్ గా గుర్రం శ్రీనివాస్ గౌడ్

సైదాపూర్ ,విశాలభారతి:
సైదాపూర్ మండల నూతన తహసీల్దార్గా గుర్రం శ్రీనివాస్ గౌడ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన దూలం మంజుల వీణవంక బదిలీ కాగ వీణవంక విధులు నిర్వహించిన గుర్రం శ్రీనివాస్ గౌడ్ సైదాపూర్ తహసీల్దార్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ను నాయబ్ తాసిల్దార్ నాగార్జున గౌడ్,ఆర్ఐలు వినోద్,సతీష్,సీనియర్ అసిస్టెంట్ సంతోషిని సిబ్బంది రాజు కుమార్, శరత్,జ్యోతి,రాధిక



పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. తహసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం చేస్తానని అన్నారు.

## పేదల కోసం సన్నబియ్యం



సికింద్రాబాద్,విశాలభారతి:
రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని కంటేస్టేడ్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ ఇంచార్జ్ అదం సంతోష్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గములో గురువారం నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. బౌద్ధ నగర్ డివిజన్ సంజీవ పురంలోని లోని సన్నబియ్యం లబ్ధిదారు లలిత ఇంట్లో అదం సంతోష్ గురువారం భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు.



కొత్తపేట డివిజన్ కామినేని హాస్పిటల్ ఎదురుగా అక్రమ భారీ వాణిజ్య నిర్మాణం.



గడ్డి అన్నారు డివిజన్ పటేల్ నగర్ రోడ్ నెంబర్ 2 లో అక్రమ కమర్షియల్ నిర్మాణం.

# పదుల సంఖ్యలో ఫిర్యాదులున్న ఆగని అక్రమ నిర్మాణాలు

- సరూర్నగర్ సర్కిల్లో వెలుస్తున్న అక్రమ వాణిజ్య నిర్మాణాలు
- నోటీసులు ఇచ్చిన ఆగని అక్రమ నిర్మాణాలు.
- తెలిసినా పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

ఎల్బీనగర్ విశాలభారతి:
అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు ఉపేక్షించరాదన్న నిబంధనలు ఉన్నప్పటికీ సరూర్నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. కొక్కోలుగా నిర్మాణాలు చేపట్టడం అధికారుల కాసుల కక్కుర్తి నిదర్శనమని కొత్తపేట,గడ్డి అన్నారం ప్రాంత ప్రజలు




అనుకుంటున్నారు. యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న అధికారుల పట్టించుకోకపోవడంపై అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**దొడ్డి దారిలో నిర్మాణాలు.**
సరూర్నగర్ సర్కిల్ కొత్తపేట్ డివిజన్లోని ఓ అక్రమ వాణిజ్య భారీ షెడ్డు నిర్మాణ పనులు కేవలం టౌన్ ప్లానింగ్ సిబ్బంది పనులు ఆపినంతవరకే ఆపినట్టుగా యాక్టింగ్ చేస్తూ సిబ్బంది వెళ్ళగానే మళ్లీ అక్రమ నిర్మాణదారులు పనులను వెంటనే ప్రారంభించడం విచిత్రం,టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అక్రమనిర్మాణాలకు సరూర్నగర్ సర్కిల్ ఒక అడ్డాగ మారిందంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరూర్నగర్ సర్కిల్ లో మరో అక్రమ నిర్మాణం యథేచ్ఛగా గడ్డి అన్నారం డివిజన్లోని రెడ్ క్రాస్ సొసైటీ హాస్పిటల్ రోడ్ నెంబర్ 02 లో నివాస ప్రాంతాలలో అక్రమ కమర్షియల్ నిర్మాణం చేపడుతున్న అడ్డుకునే అధికారులు కరువైయ్యారు. అధికారుల పూర్తి సహకారాలతోనే నిర్మాణాలు చేపడుతున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, సరూర్నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు దృష్టి పెట్టి అక్రమ



# జెండాను ఆవిష్కరించిన అంగన్వాడి ఉద్యోగులు

బాల్కొండ,విశాలభారతి:
భీమ్గల్ మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగులు మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు మాట్లాడుతూ...అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక పండుగ అని అన్నారు.ఇది కార్మికుల కృషి,వారి హక్కులను గౌరవించడానికి అంకితం చేయబడిన రోజు అని,ఇది 1886లో చికాగోలో జరిగిన హే మార్కెట్ కార్యక్రమంలో ప్రారంభమైందని తెలిపారు. అక్కడ కార్మికులు 8గంటల పనిదినల కోసం పోరాడారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు ప్రమీల,గంగ లక్ష్మి, జ్యోతి,మంజుల,యమునా,భాగ్య,వసంత,స్వరూప,జయంతి, అంగన్వాడి టీచర్లు,ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



# పేటలో హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థ ప్రార్ధన సమావేశం

- టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్.

సూర్యాపేట,విశాలభారతి:
సూర్యాపేట జిల్లా కేంద్రం శాంతినగర్ నందు గురువారం బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో హత సాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల జ్ఞాపకార్థ ప్రత్యేక ప్రార్థన సమావేశం ఘనగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య ప్రసంగికులు బిషప్ జాషువా మండపల్లి హైదరాబాద్,అల్లం ప్రభాకర్ రెడ్డి టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఏఐసిసి జాతీయ అధ్యక్షులు రెవ. జాన్ బెన్నీ లింగం,సిసిటి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోకల అశోక్,యు. ఐసీ జెఎసి జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని సంతాపం తెలుపుతూ మంచి వక్తను సమాజం కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా అధ్యక్షులు కోట గోపి, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ గడ్డం డేవిడ్ రాజు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ డా. జలగం జేమ్స్, కోదాడ అధ్యక్షులు రెవ. డా,వి. యెషయా, తుంగతుర్తి అధ్యక్షులు రెవ. బాకీ పరంజ్యోతి, హుజూర్నగర్ చైర్మన్ రెవ. తలకప్పల సుధాకర్,పాస్టర్ ఉటుకూరి రాజు, రెవ. బాబు రావు, రెవ. ధరవత్ లాకు నాయక్, బ్రదర్ బొజ్జ ప్రశాంత్,రెవ. ఎర్పుల క్రిస్టోఫర్, సుందర్ రావు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# ఇసుక వేలం నిర్వహించిన రెవెన్యూ అధికారులు

బాల్కొండ,విశాలభారతి:
భీమ్గల్ మండలంలోని బెజ్జోరా గ్రామంలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తరలించి,గ్రామ శివారులో డంప్ చేసిన ఇసుకను గత నెల 28వ తేదీన రెవెన్యూ అధికారులు సీజ్ చేయడం జరిగింది.సీజ్ చేసిన ఇసుకను గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో మొహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు.ఈ వేలంలో ఏడుగురు వ్యక్తులు పాల్గొన్నారు. రూ.22వేల నుంచి ప్రారంభమైన ఇసుక వేలం పాట చివరికి బాబాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సమీర్ రూ. 51వేలకు దక్కించుకున్నారు.ఈ డబ్బులును ప్రభుత్వ ఖజానాకు చెల్లించాక ఇసుకను తీసుకెళ్లాలని తహసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,ఆర్.ఐ మల్లేష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి

- రాచకొండ సిపి సుధీర్ బాబు
- సీపీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్
- 300 మందికి పైగా వైద్య సేవలను సద్వినియోగం

విశాలభారతి, హైదరాబాద్ :
రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో మల్కాజిగిరి జోన్ లోని నేరేడ్ మెట్ సీపీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ ను రాచకొండ కమిషనర్, ఆర్కేఎస్సీ చైర్మన్ జి.సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా వైద్య సేవలను అందుకున్నారు. అనంతరం రాచకొండ సిపి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల దృష్టి సారించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో మామోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్తో పాటు ఎక్స్రే మరియు అల్ట్రాసౌండ్ స్కానింగ్తో సహా వివిధ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందించారు. దీనికి అదనంగా, సోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ డిజిటల్



ఉచిత కంటి పరీక్ష అందించగా, సౌజన్య దంత సంరక్షణ ఆసుపత్రులు దంత సంరక్షణకు అవసరమైన పరికరాలు మరియు మౌలిక సదుపాయాలను అందించాయి. డాక్టర్ కె.కల్పన రఘునాథ్ క్యాన్సర్ ని ముందుగానే గుర్తించడం,దాని నివారణ చికిత్సా, జీవనశైలి మార్పులపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీలు పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డిసిపి సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ రాధిక నాథ్, ఆర్కేఎస్సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## హాలీవుడ్ స్టైల్‌లో 'హిట్ 3'

నాచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3: ది థర్డ్ కేస్' సినిమా గ్రాండ్ గా విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రైమ్ థ్రిల్లర్ సినిమా రిలీజైన తొలి రోజు నుంచే సూపర్ టాక్ తెచ్చుకుంది. శైలేష్ కొలను డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా, నాని కెరీర్‌లో మరో ట్రెండ్ సెట్టర్ గా నిలిచేలా కనిపిస్తోంది. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించగా, మిక్కీ జె మేయర్ సంగీతం సినిమాకు బూస్ట్ ఇచ్చింది. యాక్షన్, సస్పెన్స్, ఎమోషన్స్‌తో నిండిన ఈ సినిమా యూత్, ఎన్‌ఆర్‌ఐ ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తోంది. 'హిట్' ఫ్రాంచైజ్‌లో మూడో సినిమాగా వచ్చిన 'హిట్ 3' బంపర్ ఓపెనింగ్స్ సాధించింది. పలుచోట్ల బుకింగ్స్ ఆలస్యమైనా, ఇప్పుడు ఫాస్ట్ ఫిల్లింగ్‌తో జోరు చూపిస్తోంది. సినిమాలో నాని పవర్‌ఫుల్ ఆఫీసర్ రోల్, ట్రైలర్‌లో చూపించిన థ్రిల్లింగ్ సీన్స్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తున్నాయి. ఈ సినిమా యంగ్ జనరేషన్‌కు కనెక్ట్ అయ్యేలా ఉందని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. సినిమా హైలైట్ ఏంటంటే, దీని హాలీవుడ్ స్టైల్ బ్యాక్‌డ్రాప్. సినిమా విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు హాలీవుడ్ రేంజ్‌లో ఉన్నాయని టాక్ వచ్చింది. ఈ స్టైలిష్ అప్రోచ్ యూత్, ఎన్‌ఆర్‌ఐ ఆడియన్స్‌కు బాగా నచ్చింది. యూఎస్‌లో సినిమా ఓపెనింగ్స్ సూపర్ పాజిటివ్ టాక్‌తో మొదలయ్యాయి. నెక్స్ట్ జనరేషన్ యూత్‌కు సినిమా ఫుల్ కిక్ ఇచ్చిందని సోషల్ మీడియాలో రివ్యూస్ వస్తున్నాయి. నాని ఈ సినిమాతో టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేశాడని అంటున్నారు. సినిమాలో నాని నటన, స్టైలిష్ లుక్‌తో అదరగొట్టాడు. హాలీవుడ్ లెవెల్ ప్రొడక్షన్ వాల్యూస్ సినిమాకు ప్లస్ అయ్యాయి. యాక్షన్ ఎపిసోడ్స్‌లో సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్, క్యామియోలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. యూఎస్‌లో ఈ సినిమా నెక్స్ట్ జనరేషన్ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అయింది. ఫస్ట్ డే షోస్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు, సోషల్ మీడియాలో పాజిటివ్ రివ్యూస్ సినిమా సక్సెస్‌ను సూచిస్తున్నాయి. ఈ టాక్ కొనసాగితే, సినిమా వీకెండ్ కలెక్షన్స్ భారీగా ఉంటాయని ట్రేడ్ అంచనా. 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద బంపర్ ఓపెనింగ్స్ సాధించడంతో నాని ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇక ఫ్యామిలీ ఆడియన్స్ కు ఏ స్థాయిలో రీచ్ అవుతుంది అనేది చూడాలి. కానీ యూత్, మాస్ ఆడియన్స్‌ను రీచ్ చేస్తూ సినిమా కలెక్షన్స్ రాబట్టే అవకాశం ఉంది. సినిమా కంటెంట్ బలంగా ఉండటంతో ఈ లక్ష్యం సాధ్యమేనని నాని టీమ్ ధీమాగా ఉంది. మొత్తంగా, 'హిట్ 3' హాలీవుడ్ స్టైల్‌తో టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సృష్టించింది. నాని ట్రెండ్ సెట్టింగ్ పెర్ఫార్మెన్స్, సినిమా స్టైలిష్ మేకింగ్ యూత్, ఎన్‌ఆర్‌ఐలను ఆకట్టుకుంటోంది. యూఎస్‌లో సూపర్ ఓపెనింగ్స్, ఇండియాలో పాజిటివ్ టాక్‌తో సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్ళడం పక్కా అని అంటున్నాడు. మరి ఈ వీకెండ్‌లో సినిమా ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

## ఒకే ఫ్రేమ్‌లో దిగ్గజ లెజెండ్స్



అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం `వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ముంబయిలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం మే 1 నుంచి 4 వరకు ముంబయి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ సినిమాల గురించి మాత్రమే కాదు. ఓటీటీలు, కామిక్స్, డిజిటల్ మీడియా, యానిమేషన్, వీఎఫ్ ఎక్స్ ఇలా సినీ పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలపై చర్చించనున్నారు.కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భారతీయ చలన చిత్ర దిగ్గజాలు పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోదీప్రారంభించారు. మారుతున్న సాంకేతికత నుంచి యంగ్ జనరేషన్‌ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. ఇదిలా ఉంటే ఈ కార్యక్రమంలో ఓ అరుదైనసన్నివేశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ ముంబయికి వెళ్లిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన నటీనటులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఒకనాటి డ్రీమ్ గర్ల్, రాజకీయ నేత హేమామాలిని, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం వేవ్స్ వేడుక జరుగుతున్న సమయంలో మోహనల్ లాల్, రజనీకాంత్, హేమామాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి ఒకే దగ్గర కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. ఈ లెజెండ్స్ అరుదైన కలయికకు సంబంధించిన ఫొటోలని మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.



## బేబీ నెక్స్ట్ స్టెప్ ఏంటి..?

షార్ట్ ఫిలిమ్స్ తో మెప్పించిన వైష్ణవి చైతన్య ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చింది. బేబీ సినిమాతో అమ్మడు లీడ్ రోల్ ఛాన్స్ అందుకోగా అది కాస్త సూపర్ హిట్ అయ్యింది. బేబీ హిట్ పడటంతో వైష్ణవికి వరుస ఛాన్స్ లు వచ్చాయి. ఆశీష్ తో లవ్ మీ సినిమా చేసిన అమ్మడు ఆ సినిమా ఫెయిల్ అవ్వడంతో కాస్త కంగారు పడింది. ఐతే సిద్ధుతో జాక్ సినిమా ఒడ్డున పడేస్తుందని భావించగా అది కూడా తుస్సుమన్నది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కిన జాక్ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేసిన వైష్ణవి చైతన్య మరో ఫెయిల్యూర్ సినిమా తన ఖాతాలో వేసుకుంది. లవ్ మీ సినిమా పోయినా జాక్ తనను కాపాడుతుందని భావించిన వైష్ణవి చైతన్యకు పెద్ద షాక్ తగిలినట్టు అయ్యింది. వరుసగా రెండు సినిమాలు నిరాశ పరిస్తే ఎంత పెద్ద స్టార్ హీరోయిన్ కైనా ఛాన్స్ లు రావడం కష్టం అలాంటిది వైష్ణవి చైతన్యకు ఇక మీదట అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ముఖ్యంగా అమ్మడు ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా అన్నట్టు కాకుండా పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు చేస్తే బెటర్ అని ఆడియన్స్ భావిస్తున్నారు. అలాంటి సినిమాల వల్లే కొన్నాళ్లు కెరీర్ సాఫీగా వెళ్లే ఛాన్స్ ఉంటుంది. అలా కాకుండా అవకాశం రావడమే ఎక్కువ అనుకుంటూ ఏ సినిమా పడితే ఆ సినిమా చేస్తే మాత్రం ఇలానే కెరీర్ బ్రేకులు పడుతూ వస్తుంది. వైష్ణవి చైతన్య నెక్స్ట్ హిట్ పడే వరకు కాస్త జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. సినిమాలు ఎలాగు లేట్ అవుతున్నాయని వైష్ణవి చైతన్య ఈమధ్య సోషల్ మీడియాలో జోరు పెంచింది. తన టీం తో తన ఫోటో షూట్స్ ని ఎప్పటికప్పుడు ట్రెండ్ చేస్తూ ఫాలోవర్స్ ని మెప్పిస్తుంది అమ్మడు. తెలుగు అమ్మాయిగా ముందు యూట్యూబ్ సీరీస్ లు సినిమాల్లో సైడ్ రోల్స్ చేసిన వైష్ణవి చైతన్య బేబీతో మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేసినా కూడా ఆ తర్వాత చేసిన రెండు సినిమాలు నిరాశపరచడంతో అమ్మడి నెక్స్ట్ సినిమాలు ఆమె కెరీర్ డిసైడింగ్ ఫ్యాక్టర్స్ గా మారాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.